RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 6 | గురువారం 23 - 1 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 6 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 23 THURSNDAY JANUARY 2025 PAGES : 8 Rs :2-00









## లోకేష్ కొత్త పదవి ఖరారు

### చంద్రబాబు కొత్త టీం, లిస్టులో..!

అమరావతి: సీఎం చంద్రబాబు పార్టీ ప్రక్షాళన దిశగా కసరత్తు చేస్తున్నారు. టీడీపీ పొలిట్ బ్యూరో లో మార్పుల కు రంగం సిద్దం అవుతోంది. నారా లోకేష్ కు కీలక బాధ్యతలు దక్కనున్నాయి. ప్రస్తుతం పొలిట్ బ్యూరోలో ఉన్న కొందరు సీనియర్లకు పార్టీలో ఇతర బాధ్యతలు కేటాయించనున్నారు. సీనియార్టీ - యువత సమతుల్యంతో పొలిట్ బ్యూరో కూర్పు చేస్తున్నట్లు తెలుస్తోంది. నందమూరి బాలకృష్ణకు పార్టీలో ప్రాధాన్యత దక్కనుంది. పార్టీ పరంగా కొత్త టీంలో పలువురి పేర్లు రేసులో ఉన్నాయి.

**పార్టీ ప్రక్షాళన** : ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ లో కీలక మార్పులకు సిద్దం అవుతున్నట్లు తెలుస్తోంది. పార్టీ పదవుల విషయంలో కొత్త నిర్ణయాలను అమల్లోకి తీసుకు రానున్నారు. వరుసగా రెండు సార్లు ఒకే పదవిలో ఉన్నవారికి పదోన్నతి.. లేదా కొంత కాలం పదవులకు దూరం గా ఉండేలా విధాన ప రమైన నిర్ణయాన్ని అమలు చేయనున్నట్లు తెలు స్తోంది. అందులో భాగంగా ముందుగా పార్టీ రాష్ట్ర కార్య వర్గం .. పొలిట్ బ్యూరో లో మార్పులు జరగను న్నాయి. కొత్త పొలిట్ బ్యూరోలో ప్రస్తుతం ఉన్న కొం దరిని తప్పించే అవకాశం కనిపిస్తోంది. కింది స్థాయి కార్యకర్తే అధినేత అనే నినాదంతో కేడర్ కు ప్రాధాన్యత ఇస్తూ పార్టీ బాధ్యతల్లో మార్పులకు కసరత్తు కొనసాగుతోంది.

**లోకేష్ బాధ్యతలు** :ఇక, లోకేష్ కు పార్టీలో బాధ్యతలు పెరగటం ఖాయంగా కనిపిస్తోంది. పార్టీలో వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి లోకేష్ కు దక్కనుంది. ఈ పదవి లోకేష్ కు ఇవ్వటం పైన పార్టీలో కొంత కాలంగా చర్చ సాగుతోంది. తాజాగా.. లోకేష్ కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలనే పార్టీలో డిమాండ్. .జనసేన నుంచి అభ్యంతరాలు రావటంతో ఈ అంశం పైన ఎవరూ చర్చ చేయవద్దని పార్టీ నాయకత్వం ఆదేశించింది. ఈ క్రమంలో ఇప్పుడు లోకేష్ కు పార్టీలో ముందుగా వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఖాయమైనట్లు తెలుస్తోంది. కీలకమైన పొలిట్ బ్యూరోలో సీనియార్టీ - యువతకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు సమాచారం. ఫిబ్రవరిలో ఈ మేరకు అధికారికంగా నిర్ణయం జరిగే అవకాశం ఉంది.

**ఛాన్స్ దక్కేదెవరికి** : పొలిట్ బ్యూరో నుంచి తప్పించే వారికి పార్టీ బాధ్యతలు అప్పగించనున్నారు. పార్టీలో క్రియా శీలకంగా ఉన్న వారికి పొలిట్ బ్యూరోలో ఛాన్స్ దక్కనుంది. అందులో విజయవాడ ఎంపీ కేశినేనిచిన్ని,రామ్మోహన్ నాయుడు, అమలాపురం ఎంపీ మాథుర్ తో సహా ఇద్దరు మహిళా నేతల పేర్లు వినిపిస్తున్నాయి. ఏపీలోని మూడు రీజియన్లతో పాటుగా తెలంగాణ నుంచి ముగ్గురు నేతలకు అవకాశం దక్కనుంది. నందమూరి బాలకృష్ణ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. దీంతో.. ఈ కసరత్తులో చంద్రబాబు తుది నిర్ణయంఏంటనేదిఇప్పుడుఆసక్తికరంగా మారుతోంది.

## మాజీ మంత్రి కాకాణిపై కావలిలో కేసు




అమరావతి: ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డిపై కావలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఇటీవల బోగోలు మండలం కోళ్లదిన్నెలో జరిగిన ఓ కార్యక్రమంలో కాకాణి మాట్లాడుతూ పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ వ్యవహారంపై కోళ్లదిన్నెకు చెందిన ప్రసన్న పోలీసులను ఆశ్రయించారు. పోలీసులపై మాజీ మంత్రి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఫిర్యాదు చేశారు.

**అసలేం జరిగిందంటే..**

బోగోలు మండలం కోళ్లదిన్నెలో ఇటీవల టీడీపీ, వైసీపీ నేతల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఇరువర్గాలు ఒకరిపై మరొకరు దాడి చేసుకోవడంతో పలువురు గాయపడ్డారు. వైసీపీ కార్యకర్తలను పరామర్శించేందుకు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లారు. ఈ క్రమంలోనే అక్కడున్న పోలీసులతో కాకాణి అనుచితంగా ప్రవర్తించారు. తొందర్లోనే వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తుందని.. అప్పుడు మీరు ఎక్కడున్నా తీసుకొచ్చి బట్టలూడదీస్తానంటూ పోలీసులకు వార్నింగ్ ఇచ్చారు. టీడీపీ నేతలు, కార్యకర్తలను కూడా వదలబోమని హెచ్చరించారు. మాజీ మంత్రి వ్యాఖ్యలపై టీడీపీ నేత వంటేరు ప్రసన్న కావలి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా.. పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

## ఎపిలో ఐటి కార్యకలాపాలు ప్రారంభించండి..!

### విప్రో ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రిషద్ ప్రేమ్ జీ తో మంత్రి లోకేష్ భేటీ



**దావోస్,:**విప్రో ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రిషద్ ప్రేమ్ జీతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్ బెల్వేడేర్ లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... విప్రో వృద్ధి వ్యూహం, ప్రాంతీయ విస్తరణ ప్రణాళికలకు అనుగుణంగా ఐటి రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నం, విజయవాడ, తిరుపతిలో కార్యకలాపాలు ప్రారంభించండి. ఎఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, పునరుత్పాదక శక్తిలో అత్యంత నైపుణ్యం కలిగిన ఐటి వర్క్‌ఫోర్స్‌ను అభివృద్ధి చేయడానికి నైపుణ్య కార్యక్రమాలపై విప్రోతో సహకరించండి. వైజాగ్, విజయవాడలో గ్లోబల్ డెలివరీ కేంద్రాలు, ఆర్ అండ్ డి హబ్‌ల ఏర్పాటును అన్వేషించండి. ఇప్పటికే ఎపిలో హెచ్ సిఎల్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్ర, జోహో, డబ్ల్యుఎన్ ఎస్ గ్లోబల్ సర్వీసెస్, సియంట్ వంటి సంస్థ తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. త్వరలో విశాఖపట్నానికి టిసిఎస్ రాబోతోంది. ప్రస్తుతం ఎపిలో ఐటి సంస్థలకు పూర్తి అనుకూలమైన పర్యావరణ వ్యవస్థ అందుబాటులో ఉందని మంత్రి లోకేష్ తెలిపారు. రిషద్ ప్రేమ్ జీ మాట్లాడుతూ... రాబోయే అయిదేళ్లలో విప్రో జిఇ హెల్త్ కేర్ భారత్ లో తయారీ, ఆర్ అండ్ డి రంగాల్లో 8వేల కోట్లు పెట్టుబడి పెట్టబోతోంది. విప్రో సంస్థ రెండున్నర లక్షల మంది ఉద్యోగులతో ప్రపంచవ్యాప్తంగా 50కిపైగా దేశాల్లో గ్లోబల్ ఐటి సేవలను అందిస్తోంది. రూ.3.5లక్షల కోట్ల మార్కెట్ క్యాపిటైజేషన్ తో ఏటా రూ.90వేలకోట్ల ఆదాయాన్ని ఆర్జిస్తోంది. ఎమర్జింగ్ టెక్నాలజీస్, బ్లాక్ చైన్, ఎఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ రంగాల్లో పెట్టుబడులు పెడుతున్నా, ఎపి ప్రభుత్వ విజ్ఞప్తిపై బోర్డు సభ్యులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని రిషద్ ప్రేమ్ జీ చెప్పారు.

## కర్ణాటక రోడ్డు ప్రమాదంపై పవన్ కల్యాణ్ స్పందన



అమరావతి: కర్ణాటకలో ఓ వాహనం బోల్తా పడగా... ఏపీకి చెందిన నలుగురు మృత్యు వాత పడ్డారు. దీనిపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. కర్ణాటకలోని సింధనూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వేద పాఠశాల విద్యార్థులు, ఆ వాహన డ్రైవర్ మృతి చెందడం తనను దిగ్భ్రాంతికి గురి చేసిందని వెల్లడించారు. కర్నూలు జిల్లా మంత్రాలయంలోని వేద పాఠశాలకు చెందిన విద్యార్థులు హంపిలో ఆరాధనోత్సవానికి వెళుతూ ఈ ప్రమాదానికి గురయ్యారని తెలిసిందని వివరించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని... మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని పవన్ స్పష్టం చేశారు.

## మణిపూర్ లో కీలక పరిణామం... బీజేపీ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్న నితీశ్ కుమార్ పార్టీ



మణిపూర్ : మణిపూర్ రాజకీయాల్లో ఊహించని పరిణామం చోటు చేసు కుంది. ఆ రాష్ట్రంలోని బీజేపీ నేతృత్వంలో ఉన్న ప్రభు త్వానికి నితీశ్ కుమార్ కు చెందిన జేడీయూ మద్దతు ఉపసంహరించుకుంది. ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్నట్టు మణిపూర్ రాష్ట్ర జేడీయూ పార్టీ అధ్యక్షుడు బీరేన్ సింగ్ అధికారికంగా ప్రకటన విడుదల చేశారు. తమకున్న ఏకైక ఎమ్మెల్యే అబ్దుల్ నాసిర్ ప్రతిపక్షంలో ఉంటారని చెప్పారు. మణిపూర్ లో 60 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. 2022లో జరిగిన మణిపూర్ అసెంబ్లీ ఎన్నికల్లో జేడీయూ 6 స్థానాల్లో విజయం సాధించింది. అయితే, ఎన్నికలు జరిగిన కొన్ని నెలల్లోనే ఐదుగురు ఎమ్మెల్యేలు బీజేపీలో చేరిపోయారు. తాజాగా మణిపూర్ లో బీజేపీ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోవడంతో నితీశ్ కుమార్ వైఖరి చర్చనీయాంశంగా మారింది. కేంద్రంలో, బీహార్ లో ఎన్డీయే కూటమిలో జేడీయూ కొనసాగుతోంది. కేంద్ర ప్రభుత్వంలో బీజేపీ తర్వాత తెలుగుదేశం, జేడీయూలు పెద్ద పార్టీలుగా ఉన్నాయి.

## గూగుల్ క్లౌడ్ విస్తరణకు ఏపీ అనుకూలం: దావోస్‌లో సీఎం చంద్రబాబు




దావోస్ : సర్వర్‌ల కోసం సొంత చిప్‌లను రూపొందిస్తున్న గూగుల్ విశాఖపట్నంలో డిజైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాల్సిందిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్‌ను కోరారు. గూగుల్ క్లౌడ్ తన సర్వర్ సప్లై చైన్ అనుసంధానించేలా తయారీ యూనిట్‌ను ఏపీలో నెలకొల్పాలని థామస్ కురియన్‌కు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. సర్వర్ నిర్వహణ సేవల విషయంలో ఏపీని ప్రధాన కేంద్రంగా చేసుకోవాలని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని థామస్ కురియన్‌కు ముఖ్యమంత్రి తెలిపారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో భాగంగా దావోస్ వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. మూడో రోజు పర్యటనలో రాష్ట్రానికి పెట్టుబడుల్ని ఆకట్టుకునేందుకు ప్రముఖ సంస్థల అధిపతులతో చర్చలు జరిపారు.

**గూగుల్‌తో ఇప్పటికే పలు ఒప్పందాలు**

క్లౌడ్ ప్రొవైడింగ్ రంగంలో ప్రపంచంలో మూడో అతి పెద్ద సంస్థ అయిన గూగుల్ క్లౌడ్.. తన ప్లాట్‌ఫామ్ కింద ఇప్పటికే భారత్‌లోని ఢిల్లీ, ముంబైలో రెండు క్లౌడ్ రీజియన్లు ఏర్పాటు చేసింది. ఇటీవల విశాఖపట్నంలో తమ 'డేటా సిటీ' ఏర్పాటు చేసేందుకు ఏపీ ప్రభుత్వంతో ఎంవోయూ కుదుర్చుకుంది. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగాన్ని అభివృద్ధి చేయడానికి, రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలను పెంపొందించేందుకు ఏపీతో ఒప్పందం చేసుకుంది.

**పెట్రోనాస్ ప్రెసిడెంట్‌తో ముఖ్యమంత్రి చర్చలు**


పెట్రోనాస్ ప్రెసిడెంట్, గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముహమ్మద్ తౌఫిక్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. 'పెట్రోనాస్' మలేషియాకు చెందిన ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కంపెనీ. ప్రస్తుతం గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా, గ్రీన్ మాలిక్యులస్‌కు సంబంధించి భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ప్రయత్నిస్తోంది. 2030 కల్లా ఏడాదికి 5 మిలియన్ టన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకు సంబంధించి కాకినాడ ప్లాంటులో రూ.13,000 కోట్ల నుంచి రూ.15,000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. పెట్రోకెమికల్ హబ్‌గా అవతరిస్తున్న మూలపేటలోనూ, అలాగే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌లోనూ పెట్టుబడులు పెట్టాల్సిందిగా ముహమ్మద్ తౌఫిక్‌ను ముఖ్యమంత్రి ఆహ్వానించారు.

**పెప్సీకో అధిపతులతో సమావేశం**

పెప్సీకో ఇంటర్నేషన్ బెవరేజస్ సీఈవో యూజీన్ విల్లెంసెన్, పెప్సీకో ఫౌండేషన్ చైర్మన్ స్టీఫెన్ కెహూతో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. పెప్సీకో ప్రపంచంలో రెండో అతిపెద్ద ఫుడ్ బెవరేజెస్. ఇప్పటికే ఏపీలోని శ్రీసిటీలో బాటిలింగ్ ప్లాంట్ నిర్వహిస్తున్న పెప్సికో బెవరేజెస్... విశాఖపట్నాన్ని గ్లోబల్ డెలివరీ సెంటర్‌గా చేసుకుని పెప్సీకో డిజిటల్ హబ్‌ను ఏర్పాటు చేయవచ్చని ముఖ్యమంత్రి సూచించారు. గ్లోబల్ బిజినెస్ సర్వీస్ సెంటర్‌ను విశాఖకు విస్తరించాల్సిందిగా కోరారు. కుర్‌కురే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ ఏర్పాటుతో పాటు పెప్సీకో తమ సప్లై చైన్ ద్వారా రైతులకు ప్రయోజనం చేకూర్చేలా ఏపీసీఎన్ఎఫ్‌తో భాగస్వామ్యం కావాలని సూచించారు. బహ్రెయిన్ ప్రైమ్ మినిస్టర్ కార్యాలయ ప్రతినిధి హమద్ అల్ మహ్మీద్, ముంతాలకత్ సీఈవో అబ్దుల్లా బిన్ ఖలీఫా అల్ ఖలీఫాతోనూ ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీలను వివరించిన ముఖ్యమంత్రి... స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కోసం ఏపీకి రావాలని వారిని ఆహ్వానించారు.

# సూర్యలంకలోని ఆక్రమణలపై స్పందించిన అధికారులు










రాయల్ జర్నలిజం(బాపట్ల) జనవరి 22 : సూర్యలంక తీరం లో జరుగుతున్న ఆక్రమణలపై అధికారులు వేగంగా స్పందించారు. సోమావారం నుండి సూర్యలంక లో జరుగుతున్న కబ్జాలపై వివిధ మీడియాలలో వస్తున్న కదనాలకు అధికారులు స్పందించారు. బుదవారం మధ్యాహ్నం సమయంలో డిప్యుటీ తహసిల్దార్ సలిమా, సెక్రెటరీ మరియు రెవెన్యు సిబ్బంది సూర్యలంక కు చేరుకొని కబ్జాకు గురైన రెండు స్థలాలను గుర్తించి ఒక స్థలమునకు కట్టిఉన్న ఆకుపచ్చరంగు పట్టాలను తొలగి0పచేసి, కబ్జా చేసి గోడలు నిర్మించిన స్థలమునకు ఏర్పాటుచేసిన బోర్డులను సైతం తొలగి0పచేసి సదరు స్థలం లో నిర్మించి యున్న గోడలను కూడా తొలగించి వెంటనే ఖాళీచేయి0 చవ లసినదిగా అధి కారులను ఆదిసి ంచి వెళ్ళగా, సా యం సమయలో ఆర్ .డి.ఓ గ్లోరియా, డిప్యుటీ తహసిల్దార్ సలిమా మరియు సిబ్బందితో కలిసి వచ్చి ఆక్రమణకు గురైన స్థలం లో నిర్మించి ఉన్న గోడలను సైతం తొలగి0పచేసి గురువారం ఉదయానికి ఎట్టిపరి స్థితుల్లో స్థలం మొత్తం ఖాళీ చేసివేయాలని దగ్గరుండి మరీ గోడల నిర్మాణములను తొలగి0పచేసి మరికొన్ని ఆక్రమణలు పసిగట్టే పనిలో నిమైగ్నమై ఉన్నట్లు వారు తెలిపారు. సూర్యలంక తీరం లో ఏర్పాటు చేసిన రిసాట్ ల యజమానులను గురువారం సాయంత్రం స్థానిక డి.ఎస్.పి కార్యాలయములో సమావేశం ఏర్పాటు చేసినట్లు సమాచారం. వేగంగా స్పందించి న అధికారుల పనితీరు పై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేవిదంగా అధికారులు చర్యలు తీసుకోవాలి:జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్




రాయల్ జర్నలిజం(బాపట్ల) జనవరి 22 : ప్రగతిని చాటి చెప్పేలా జాతీయ పండుగను అధికారులు ఘనంగా నిర్వహించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. గణతంత్ర దినోత్సవం నిర్వహణపై జిల్లా అధికారు లతో బుధవారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు. గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు తీరు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా స్టాల్స్ ప్రదర్శించాలన్నారు. 18 స్టాల్స్ ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా ప్రగతిని చాటి చెప్పేలా శకటాల ప్రదర్శన ఉండాలన్నారు. కనీసం 12 శకటాలు ఏర్పాటు చేయాలన్నారు. గణతంత్ర దినోత్సవం నిర్వహించే పోలీస్ కవాతు మైదానాన్ని సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. జాతీయ పండుగ ఘనంగా నిర్వహిం చడానికి అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని పలు సూచనలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు అతి థులను అలరించేలా ఉండాలన్నారు. అతిథులు, అధికారుల గ్యాలరీ పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. బ్యారికేడ్ల ఏర్పాటుతో ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. వరద విపత్తు సమయంలో కష్టపడి పనిచేసిన అధికారులు, ఉద్యోగులకు అవార్డుల ప్రదానం జరుగుతుందన్నారు. ఇందుకోసం అన్ని శాఖలలో ఉద్యోగులను గుర్తించి వారి పేర్లను 23వ తేదీ సాయంత్రంలోగా కలెక్టరేట్ కు పంపాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డీవో పి గ్లోరియా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చంటిని కలిసిన బిజెపి నాయకులు



ఏలూరు జనవరి 22 :స్థానిక ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) కార్యాలయం నందు భారతీయ జనతా పార్టీ ఏలూరు జిల్లా నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా విక్రమ్ కిషోర్ ఏలూరు శాసనసభ్యులు శ్రీ బడేటి చంటి గారిని ఏలూరు శాసనసభ కన్వీనర్ గాది రాంబాబు,యువమోర్చా జిల్లా అధ్యక్షుడు అదపాక నాగ సురేష్,గొంతిన సర్వేశ్వరరావు,ఓ బి సి మోర్చా నాయకులు అగ్రహారపు వెంకటేశ్వరరావు,ప్రవీణ్ పటేల్,నాగరాజు కలవడం జరిగింది,ఈ సంధర్భముగా విక్రమ్ కిషోర్ చొదిమెళ్ల నుండి చింతలపూడి వెళ్లే రహదారిపై గుంతలను పూడ్చి నూతన రహదారి నిర్మాణం చేపట్టాలని కోరగా శాసనసభ్యులు చంటి గారు సానుకూలంగా స్పందించి తక్షణమే సంబదిత అధికారులతో చర్చించి తగిన సుచనలు ఇవ్వడం జరిగింది,కన్వీనర్ గాది రాంబాబు నామినేటెడ్ పదవుల కోసం అడుగగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే కూటమి నాయకులతో చర్చించి వెంటనే పూర్తి చేస్తామని అన్నారు.విక్రమ్ కిషోర్ గారు,సర్వేశ్వరరావు తదితరులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు

# లిబరేషన్ కాంగ్రెస్ పార్టీతోదళిత మైనారిటీ వర్గాలకు సమన్యాయం



కాకినాడ రూరల్ రాయల్ జర్నలిజం జనవరి 22: దేశంలో ఉన్న అత్యధిక నిమ్న, దళిత మైనారిటీ సామాజిక వర్గాలకి సమన్యాయం అందించేలా లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విజయకుమార్ (జి ఎస్ ఆర్ కె ఆర్)పేర్కొన్నారు. కాకినాడ రూరల్ మండలం పెనుమర్తి గ్రామంలో పార్టీ జిల్లా కార్యాలయాన్ని బుధవారం లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఎన్. క్రిష్టఫర్, ఇతర నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ దేశంలో అణగారిన వర్గాలకు, మైనారిటీ,దళిత వర్గాలకు మేలు జరిగేలా తాము కృషి చేస్తామన్నారు. రాజ్యాధికారంలో అత్యధిక స్థానాలు దక్కించుకునేలా ఇప్పటినుంచి కృషి చేస్తామని అన్నారు. కాకినాడలో కార్యాలయాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందని, ఇదే స్థాయిలో రాష్ట్రవ్యాప్తంగా తమ కార్యాలయాలు జిల్లాల వారీగా ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం గ్రామ శివారులో అత్యధిక భారీ జన సమూహంతో ప్రదర్శన నిర్వహించారు. సభలో కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారినా దళిత వర్గాలకు న్యాయం జరగటం లేదన్నారు. రాజ్యాధికా రంలో బాధితులుగా ఉన్న తమంత ఉంటేనే తమకు తాము న్యాయం చేసుకోగలు గుతామన్నారు. రానున్న ఎన్నికలకు ప్రభుత్వ పథకాలు, ఫలితాలు అందాల్సిన ప్రతి ఒక్కరు పార్టీలో చేరి పార్టీని బలోపేతం చేయడానికి క్షేత్రస్థాయిలో కృషి చేయాలని కార్యకర్తలను కోరారు. రాష్ట్ర అధికార ప్రతినిధి క్రిస్టోఫర్ మాట్లాడుతూ కాకినాడ జిల్లా పార్టీ కార్యాలయం ప్రారంభించడం అనంతరం భారీ జన సందోహం మధ్య సభ ఏర్పాటు చేసుకోవడం చాలా ఆనందదాయకంగా ఉందని, ఇదే హుషారుతో ఇదే లక్ష్యంతో మనం ముందుకు వెళ్లి ప్రతి ఒక్క దళిత నిమ్న సామాజిక మైనారిటీ వర్గాలను చేరువ కావాలన్నారు. ప్రభుత్వాల నుంచి రావలసిన పథకాలను అందేలా చేయడం బాధిత వర్గం వైపు నిలబడి వారికి న్యాయం జరిగేలా పోరాటం చేయడానికి ముందు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పులుగు నాగేశ్వరరావు, శివకోటి రాము, బెదంపూడి కృష్ణ, కల్దరి కుమారబాబు, పెదరాజు, సివకోటి అన్నవరం, కల్దరి బుచ్చిరాజు, కల్దారి అరున్ కుమార్, దిమ్మల అరుణ్ కుమార్, ఖండవల్లి లోవబాబు, ఆలపాటి ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదు....

ఏలూరు జనవరి 22:-పామాయిల్ తోటల్లో పనిచేస్తున్న కార్మికులకు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని చివరికి చనిపోయిన కనీసం అధికారులు పట్టించుకోవడంలేదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి. రామకృష్ణ ఆరోపించారు. బుధవారం నాడు మధ్యాహ్నం ముండూరు గ్రామంలో బుడపన సింహాచలం కుమారుడు శ్రీను తాడిచెట్టు మీద ఆకుల కోస్తుండగా అదుపుతప్పి అతని యొక్క గెడ కరెంటు తీగల మీద పడటం వలన వెంటనే అక్కడికక్కడే చనిపోయాడు. ఈ కాలంలో పామాయిల్ తోటలో పనిచేస్తున్న వ్యవసాయ కార్మికులకు విద్యుత్ షాక్ తగిలి ప్రమాదాలకు గురై పిట్టల్లా రాలిపోతున్నారని తెలిపారు. వారికి ప్రభుత్వం నుంచి గాని విద్యుత్ శాఖ మరియు ఉద్యానవన శాఖల నుంచి అలాంటి పరిహారం అందడం లేదని మండిపడ్డారు. ఈ కాలంలో అనేక మంది కార్మికులు చనిపోయారని జిల్లా అధికారుల దృష్టిలో ఈ సమస్యల్ని తీసుకువెళ్లిన అధికారులకు కనీసం చీమకుట్టినట్టు కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీను రోజువారి వ్యవసాయ పని, కూలి పని చేసుకుంటూ పామాయిల్ తోటలో గెలలు నరుకుతూ పని చేస్తున్న కార్మికుని కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఇలాంటి ఘటన పునరావతమవుతున్న అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు.

# పత్యామ్నాయ వస్తువులను ఉపయో గించాలి



భీమవరం రాయల్ జర్నలిజం జనవరి 22: పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ వారి ఆదేశాలను అనుసరించి భీమవరం పురపాలక సంఘం పరిధిలో 100% ప్లాస్టిక్ నిషేధం అమలు కొరకు ఈరోజు సాయంత్రం 5 గం లకు భీమవరం పురపాగల సంఘ కార్యాల యం నందు కమిషనర్ వారి ఆధ్వర్యంలో శానిటరీ ఇన్స్పెక్టర్లకు, శానిటేషన్ సెక్రటరీలకు మరి యు చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులతో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో పురపాలక సంఘం కమిషనర్ వారు మాట్లా డుతూ పట్టణంలో అన్ని రకాల ప్లాస్టిక్ కవర్లు మరియు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులపై పూర్తిస్థాయి నిషేధం ఉన్న కారణంగా విక్రయదా రులు సదరు నిషేధిత వస్తువుల క్రయవిక్రయాలు జరపరాదని నిషేధించిన ప్లాస్టిక్ వస్తువుల స్థానంలో పర్యావరణహిత ప్రత్యామ్నాయ వస్తువులను ఉపయో గించాలని వాటి అమ్మకాలు మాత్రమే జరపాలని అట్లు చేయక ప్రభుత్వం వారు నిషేధించిన ఎటువ ంటి ప్లాస్టిక్ వస్తువులు క్రయవిక్రయాలు జరిపిన యెడల వారికి పెద్ద మొత్తంలో పెనాల్టీలు విధించుటయే గాక వారి వారి షాపు యొక్క లైసెన్స్ క్లోజ్ చేయబడునని తెలియజే యడం జరిగింది అలాగే మావూల్లమ్మ అమ్మ వారి ఉత్సవాలలో ఆహార పదార్థాల క్రయవిక్ర యాలు జరుగుతున్న వారు అన్ని రకాల ఆహార భద్రత ప్రమాణాలు పాటించవలసి ందిగాను వారి షాపుల యందు చెత్త బుట్టలు తప్పక ఏర్పాటు చేసుకోవాల్సిందిగాను తెలియజేయ డమైనది చెత్తను వారి షాప్ బయట గాని రోడ్లమీద గాని పారవేసినట్లు గుర్తించిన షాపులో చెత్తబు ట్టలను ఏర్పాటు చేసుకోలే కపోయినా వారికి పెనాల్టీలు విధించబడునని తెలియ జేయ డమైనది ఈ విషయంలో చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులందరూ సహకరించి భీమవరం పట్టణంలో స్వచ్ఛతకు పాటుపడవల సిందిగా కోరడమైనది.

## భీమవరంలో...

# "బేటి బచావో బేటి పడావో" అవగాహన ర్యాలీ



భీమవరంరాయల్ జర్నలిజం)జనవరి 22, ఆడపిల్లలు ప్రశాంతమైన సురక్షిత వాతావరణంలో పెరిగేందుకు రక్షణగా నిలుస్తూ, వారి విద్యకు, అన్ని రంగాల్లో ప్రాతినిధ్యం వహించేలా ప్రతి ఒక్కరు తోడ్పాటునివ్వాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు.కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు"బేటి బచావో బేటి పడావో"(ఆడపిల్లలను రక్షించండి - ఆడపిల్లలకు చదువు చెప్పండి) కార్యక్రమాన్ని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జువ్వలపాలెం రోడ్డులోని (బాంబే స్వీట్స్ షాప్ వద్ద) మహాత్మ గాంధీ విగ్రహం నుండి అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు కార్యక్రమంపై అవగాహనపై బైక్ ర్యాలీని ఏర్పాటు చేయడం జరిగింది. తొలుత మహాత్మా గాంధీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బైక్ ర్యాలీని స్థానిక శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు జెండా ఊపి ప్రారంభించగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా బైక్ ను డ్రైవ్ చేస్తూ ర్యాలీలో పాల్గొనడం విశేషంగా ఆకట్టుకుంది. సుమారు 200 బైక్ లతో ప్రత్యేకంగా మహిళలు, విద్యార్థినులు బైక్ ర్యాలీలో పాల్గొని జిల్లా కలెక్టర్ ను అనుసరించడం జరిగింది. ప్లకార్డులను ప్రదర్శిస్తూ ప్రారంభమైన బైక్ ర్యాలీ జువ్వలపాలెం రోడ్ లోని అల్లూరి సీతారామరాజు స్మృతి వనంకు చేరుకోవడంతో ముగిసింది. అల్లూరి సీతారామరాజు విగ్రహం ముందు ఏర్పాటుచేసిన సైన్ బోర్డుపై మహిళలకు రక్షణ, విద్యకు మద్దతును ప్రకటిస్తూ ప్రతి ఒక్కరు సంతకాలు చేయడం జరిగింది. "బేటి బచావో బేటి పడావో" అవగాహన ర్యాలీ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఆడపిల్లలకు సమాజంలో అన్ని రంగాలలో ప్రాతినిధ్యం కల్పిస్తూ ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వారు చదువుకుని సుశిక్షితులు అవ్వాలని ఆమె కోరారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయించి ఆడపిల్లలను మొగ్గలోనే తుంచేసేలా భ్రూణ హత్యలకు పాల్పడడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఒక తల్లిగా, అక్కగా, చెల్లిగా, కోడలిగా ఇన్ని పాత్రలు పోషిస్తున్న మహిళ మీ తల్లిదండ్రులు, మీ అత్తమామలు ఇలానే ఆలోచన చేస్తే ఈరోజు మీరు ఈ లోకంలో ఎలా ఉండగలిగే వారో ప్రతి ఒక్కరూ ప్రశ్నించుకోవాలన్నారు.ఆడపిల్లలు సురక్షితమైన వాతావరణంలో ప్రశాంతంగా జీవించడానికి ప్రతి ఒక్కరు తోడ్పాటును అందించాలని అన్నారు. ప్రతి సంవత్సరం 2 శాతం ఆడపిల్లల లింగ నిష్పత్తిని మెరుగు పరచడం, లింగ సమానత్వం



మరియు మహిళా సాధికారతను కల్పించడం, 95 శాతం కంటే ఎక్కువ ఆసుపత్రి ప్రసవాలు జరిగే విధముగా చర్యలు తీసుకోవడం, సంవత్సరంలోని మొదటి త్రైమాసంలో గర్భవతుల నమోదు 1 శాతం చొప్పున పెరిగేలా చర్యలు తీసుకోవడం, ఒక సంవత్సరానికి 1 శాతం చొప్పున ఆడ పిల్లల, మహిళల విద్యా మరియు నైపుణ్యం పెంచడం, ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల స్థాయిలో బడి మానేసిన ఆడపిల్లలను గుర్తించండం, ఋతుస్రావం సమయంలో పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం, ఆడపిల్లల విద్య మరియు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే లక్ష్యంగా "బేటి బచావో బేటి పడావో" కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం 10 సంవత్సరాల క్రితం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. బేటి బచావో బేటి పడావో" కార్యక్రమంలో భాగంగా జిల్లాలో జనవరి 22 నుండి మార్చి 8 వరకు వివిధ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్య లై మహిళలు సురక్షితమైన జీవితాన్ని గడపడానికి, ఉన్నత విద్యావంతులు కావడానికి తోడ్పాటు ఇవ్వాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు.భీమవరం నియోజకవర్గ శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందు ఉండేలా ప్రోత్సహించాలని అన్నారు. భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం ప్రారంభించి 10 సంవత్సరములు పూర్తి చేసుకున్న సందర్భంలో భీమవరం పట్టణ%శీ% జె పి రోడ్డు గాంధీ విగ్రహం బాంబే స్వీట్ సెంటర్ నుండి అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు ఆడపిల్లలను చదివిద్దాం, ఆడపిల్లలను రక్షిద్దాం అనే నినాదంతో బైక్ ర్యాలీ ప్రారంభించడం జరిగిందన్నారు. ఆడపిల్లలు లక్ష్మీదేవితో సమానం అని వారిని గౌరవించిన చోట సుభిక్షంగా ఉంటుందని అన్నారు. ఇద్దరు ఆడపిల్లలు పుట్టగానే మూడో ఆడపిల్ల పుడుతుందనేసరికి అబార్షన్లు చేయించడం జరుగుతుందని ఆవేదనను వ్యక్తం చేశారు. ఆడపిల్లలకు విద్యలో సమాన అవకాశాలు కల్పించాలన్నారు. తద్వారా రాష్ట్రంలోనూ, దేశంలోనూ అన్ని అవకాశాల్లో సగభాగం వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆడపిల్లలు అన్ని రంగాలలోనూ ముందుకు నడిచేలా భీమవరం నియోజకవర్గం నుండి పూర్తి సహకారాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆధ్వర్యం లో అందిస్తామని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ,శిశు సంక్షేమ శాఖ అధికారి సుజాత రాణి, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, వైద్య శాఖ డిపిఎంఓ ధనలక్ష్మి, గ్రామ వార్డు సచివాలయం అధికారి వై. దోసి రెడ్డి, మాజీ ఏఎంసి



చైర్మన్లు కె. నాగేశ్వరరావు, సంఘ సేవ కులు కంతేటి వెంకటరాజు, స్థానిక నాయకులు ఇందుకూరి రామలింగరాజు, చిన్న మల్ల చంద్రశేఖర్, సి డి పి ఓ లు, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, కళాశాల విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబు కూటమి నాయకుల వల్లే విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసా : నవీన్

కాకినాడరాయల్ జర్నలిజంజనవరి 22: ఉత్తరాంధ్ర కే కకుండ యావత్ ఆంధ్రరాష్ట్రానికి మణిహారంగా నిలిచిన విశాఖ కర్మాగారం వేలదీ మంది తెలుగువారు కలిసి విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో విరోచిత పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న సంస్థ విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుజ్జీవింపజేయడానికి ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందనీ టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ మీడియా సమావేశంలో అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఎన్నిసార్లు ఢిల్లీ వెళ్ళినా అతనిపై ఉన్న కేసులు మాఫీ చేసుకోవడానికి తప్ప రాష్ట్ర అభివృద్ధికి గాని విశాఖ ఉక్కు పై కేంద్రంతో మాట్లాడడానికి గాని ప్రయత్నించలేదని నవీన్ అన్నారు నేడు అందుకు భిన్నంగా సీఎం చంద్రబాబు హస్తీనాకు వెళ్ళి రాష్ట్ర అభివృధి కి ఈ ఆరు నెలల కాలంలో సుమారు 3 లక్షల కోట్ల రూపాయలు నిధులు సమకూర్చానీ నవీన్, నేడు ఆర్థిక సంక్షోభంలో పూడుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడేందుకు రూ.11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజీని ఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినేట్ కమిటీ ఆమోదముద్ర వేసిందనీ నవీన్ అన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయాలి, ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని జగన్ రెడ్డి ప్రయత్నిస్తే విశాఖ ఉక్కును ఏ విధంగా పరిరక్షించాలని చంద్రబాబు కూటమి నాయకులు ఆహర్నిశలు శ్రమిస్తున్నారన్నారనీ. ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తికి సామర్థ్యమున్న విశాఖ స్టీల్ ప్లాంట్ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అప్పుల్లో కూరుకుపోయిందని, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు విశాఖ ఉక్కు పరిశ్రమపై ప్రత్యేక దృష్టి సారించిం దన్నారు. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కాలంటే రూ.18 వేల కోట్లైన అవసరమని విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు, ఎంపీ భరత్ తదితరులు విన్నవించిన కొద్ది రోజులకే ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద జీఎస్టీ చెల్లింపులకు రూ.500 కోట్లు, ముడిసరుకు సంబంధించి బ్యాంకు అప్పుల చెల్లింపులకు రూ.1,150 కోట్లు చొప్పున మొత్తం రూ.1,650 కోట్లను రెండు విడతల్లో కేంద్రం ఆర్థిక సాయం అందించిందన్నారు. నేడు స్టీల్ ప్లాంట్ సంక్షోభం నుంచి ఆదుకునేందుకు చంద్రబాబు కృషికి ఫలితంగా రూ.11,440 కోట్లు సాయాన్ని కేంద్ర ప్రకటించడం అభినందనీయ మాన్నారు అలాగే 75 సంవత్సరాల వయసులో కూడా తమ నాయకుడు చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిస్టలు పాటుపడడమే కాకుండా దావోస్ వెళ్లి అంత చలి లో కూడా రాష్టానికి పెట్టుబడులు తేవడానికి కృషి చేస్తున్నందుకు తమకు చాలా గర్వంగా ఉందని ఆయన వెంట యువ నాయకులు తదితరులు కూడా ఉండడం రాష్ట్ర అభివృద్ధిలో వారు కూడా ఎనలేని కృషి చేయడం కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలకు ఎంతో ఆనందదాయకమని జ్యోతుల నవీన్ అన్నారు ఈ పత్రిక సమావేశంలో రామదేవు సీతయ్యదొర ,పేరాబత్తుల రాజశేఖర్, పోతుల మోహన్రావు, అడబాల ఆంజనేయులు , జీలని తదితరులు పాల్గొన్నారు.

## భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ లో త్రిబుల్ ఈఈ..

# పూర్వ విద్యార్థుల 25 వసంతాల వేడుకలు

భీమవరం జనవరి 22: 25 సంవత్సరాల నాటి పాత మిత్రులందరు ఒకచోట కలుసుకుని పాత జ్ఞాపకాలు నెమరు వేసుకోవాలని ప్రపంచ దేశాలలో ఉన్నత స్థానాల్లో ఉన్న ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ బ్రాంచ్ పూర్వ విద్యార్థినీ విద్యార్థులు బుధవారం కళాశాలలో 25 వసంతాలు వేడుకను ఘనంగా నిర్వహించుకున్నారు. 1995 - 1999 బ్యాచ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విద్యార్థుల బృందం బుధవారం కళాశాలకు వచ్చి అప్పటి తమ గురువులను సత్కరించి తమ ఉన్నతికి కారణం కళాశాల అందించిన విజ్ఞానమే కారణమని విద్యార్థులు గురువులను సత్కరించి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. అమెరికా, ఇంగ్లాండ్, జర్మనీ దేశాలతో పాటు భారతదేశంలో కూడా వివిధ రాష్ట్రాల్లో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్లో ఉన్నత స్థానాల్లో ఉన్న విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. విద్యార్థులతో పాటు అధ్యాపకులు చలోక్తులు విసురుతూ నాడు వెనక బెంచీలో కూర్చున్న



విద్యార్థులు నేడు మొదటి వరుసలో కూర్చొని తమ అనుభవాలు చెప్పటం తమకు ఎంతో గర్వకారణంగా ఉందని తాము పాఠాలు చెప్పిన విద్యార్థి ప్రపంచ దేశాలలో ఉన్నత స్థానాల్లో ఉండటం తమకెంతో అరుదైన అనుభూతిని నింపుతుందని పలువురు అధ్యాపకులు అన్న మాటలకు విద్యార్థులు పులకించిపోయారు. పలువురు విద్యార్థులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కూడా తాము విద్యుత్ శాఖలో ఉన్నత స్థానాల్లో ఉన్నట్లు పేర్కొన్నారు. అందుకు కళాశాలలో తమకు ప్రాక్టికల్స్ ఎక్కువగా నేర్పడం వల్లనే అది సాధ్యమైందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, కళాశాల ఉపాధ్యక్షులు ఎస్వీ రంగరాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం హెడ్ డాక్టర్ బి ఆర్ కే వర్మ, అలుమిని అసోసియేషన్ కు చెందిన డాక్టర్ వి కే విశ్వనాథరాజు, ఎస్ ఆర్ కె ఆర్ పూర్వపు ప్రొఫెసర్ డాక్టర్ రాజారావు, ప్రొఫెసర్ ఎన్ శ్రీనివాస్, పీవీ జగన్నాథ రాజు, రాము తదితరులు పాల్గొని విద్యార్థులు కళాశాలపై చూపిన అభిమానానికి కృతజ్ఞతలు తెలుపుతూ మరింత ఉన్నత స్థానానికి వెళ్లాలని ఆశీస్సులు అందించారు.

## పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు పట్టణాల్లో 2 సెంట్లు ఇళ్ళ స్థలాలు ఇస్తామన్న..

# రాష్ట్ర ప్రభుత్వ హామీ కాలయాపన లేకుండా అమలుకు పూనుకోవాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమరావు



తాడేపల్లిగూడెంరాయల్ జర్నలిజం జనవరి 22ఇళ్ళు లేని నిరుపేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇళ్ళ స్థలాలు ఇస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం హామీ ఎలాంటి కాలయాపన లేకుండా త్వరితగతిన నెరవేర్చేందుకు చర్యలు చేపట్టాలని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేశారు. బుధవారం తాడేపల్లిగూడెం కపర్థీ భవనంలో ఇళ్ళ స్థలాల అర్జీ దారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భీమారావు మాట్లాడుతూ గూడు లేని నిరుపేదలకు స్వంత ఇంటి కల నెరవేర్చడానికి కూటమి ప్రభుత్వం పూనుకోవడం హర్షనీయమన్నారు. స్వంత గృహాలు లేని నిరుపేదలు అద్దెలు కట్టలేక తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నారని తక్షణమే పేదల ఇళ్ళ స్థలాలు హామీ నెరవేర్చాలని భీమారావు డిమాండ్ చేశారు. సీపీఐ పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరావు మాట్లాడుతూ గతంలో తాడేపల్లిగూడెం పట్టణంలో ఎన్నో పోరాటాలు నిర్వహించి వందలాది మంది ఇళ్ళు లేని నిరుపేదలకు ఇళ్ళ స్థలాలు ఇప్పించిన ఘనత సీపీఐ కుంద న్నారు.ప్రస్తుతం స్వంత ఇళ్ళు లేని పేదలతో ఇళ్ళ స్థలాల దరఖాస్తులు పూర్తి చేయించి అధికారులకు సమర్పిస్తు న్నామన్నారు.పేదలకు స్థలాలు దక్కేవరకు సీపీఐ పోరాడు తుందన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. సీతారాం ప్రసాద్, సికిలే పుష్పకుమారి, పట్టణ నాయకులు వడ్డాది మేరీ, ఎన్. నాగలక్ష్మి, దాస్యం రాము తదితరులు మాట్లాడారు.

**ఇళ్ళ సాధన కమిటీ ఏర్పాటు...**

తాడేపల్లిగూడెంలో ఇళ్ళు లేని నిరుపేదలతో పట్టణ ఇళ్ళ స్దలాల సాధన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. తాడేపల్లిగూడెం పట్టణ ఇళ్ళ స్థలాల సాధన కమిటీ కన్వీనర్ గా మండల నాగేశ్వరావు సభ్యులుగా బొక్కా స్వర్ణకుమారి, జె. చినసీత,నార్ల వెంకటలక్ష్మి,బుట్టా అనసూయ, కొడవలి గంగరాజు, ఎం. ప్రసన్న, కర్రి సత్యవతి,వడ్డాది మేరీ, ఎన్. నాగలక్ష్మి, కె. ఎస్తేరు రాణి, ప్రసన్న కుమార్, వెంకటేష్ ఎన్నికయ్యారు.



# పెంతుకోస్తు క్రైస్తవ మహాసభలు ప్రారంభం

మండపేట: మండపేట లో 9 రోజులు పాటు నిర్వహించనున్న పెంతుకోస్తు క్రైస్తవ మహాసభలను విజయవంతం చేయాలని తాపేశ్వరం జీసస్ క్రైస్ట్ గ్లోరీ చర్చ్ పాస్టర్,జిల్లా పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు బిషప్ డాక్టర్ డేనియల్ పాల్ పేర్కొన్నారు. మండపేట స్టేట్ బ్యాంక్ పక్కన ఉన్న పెంతుకోస్తు మహాసభల నిర్వహణ ప్రాంగణంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మండపేటలో ప్రతి ఏడాది పెంతుకోస్తు మహాసభలు నిర్వహిస్తున్నామన్నారు. గతంలో ఏడు రోజులు పాటు ఈ సభలు నిర్వహిస్తే ఈ ఏడాది తొమ్మిది రోజులు పాటు పెంతుకోస్తు మహాసభలు నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఈనెల 23 గురువారం నుండి 31 వరకు ప్రతి రోజూ ఉదయం 10 గంటల నుండి రాత్రి పది గంటల వరకు ఈ మహాసభలు నిర్వహిస్తామని తెలిపారు. వేలాది మంది క్రైస్తవులు , క్రైస్తవతరులు ఉపదేసకులు దైవజనులు హాజరవుతారని పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి 25 మంది దైవజనులు ప్రత్యేకంగా విచ్చేస్తున్నారని తెలిపారు. తొమ్మిది రోజులు ఇక్కడికి వచ్చే క్రైస్తవులందరి కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. మూడు విభాగాల్లో సభలు నిర్వహిస్తామన్నారు. ఈనెల 23వ తేదీ పెంతుకోస్తు క్రైస్తవ మహాసభలను ఆరంభిస్తామని పేర్కొన్నారు. డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ షారోన్ ప్రత్యేక వర్తమానం అందజేస్తారని తెలిపారు. అలాగే ప్రఖ్యాతి చెందిన ప్రసంగీకులు అనిల్ కుమార్ ఈనెల 31న రాత్రి ప్రత్యేక వర్తమానాన్ని అందజేస్తారని



ఆయన పేర్కొన్నారు. పలువురు ప్రముఖులు దైవజనులు ఈ సభలకు హాజరై సందేశాన్ని అందజేస్తారని తెలిపారు. మండపేట పరిసర ప్రాంతాల నుంచి క్రైస్తవులు క్రైస్తవులు ఈ సభలకు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఉండ్రాజవరపు సుందర విజయం, జీఎస్.వీ మణి కుమార్, ఎం.డేవిడ్ రాజు, కే. ఎలీషా రాజు, వీ. శ్యామ్ మహిమ కుమార్, ఎం ఏసు రత్నం, ధూళి జయరాజు, గోశాల ప్రసాద్(ఏలీయా) గాలింకి నాగేశ్వరరావు, విక్టర్ సమూయేలు,జి పాల్ సుధాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇమామ్ మౌజన్ల జీతాలు తక్షణమే విడుదల చేయాలి

## తొమ్మిది మాసాలుగా వేతనాలు లేక విలవిల..



సీతానగరం : మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మొహమ్మద్ ఆరిఫ్.బుధవారం. ఆదాయం లేని మసీదులకు ప్రభుత్వం ఇచ్చే ఇమామ్ మౌజన్ ల గౌరవ వేతనాలు అందించడంలో గతంలో ఎన్నడూ లేని తీవ్రమైన నిర్లక్ష్యాన్ని కూటమి ప్రభుత్వం ప్రదర్శిస్తోందని, నిధుల విడుదల విషయంలో నెలల తరబడి జాప్యం చేస్తే మసీదుల నిర్వహణ ఎలా సాధ్యమవుతుందని జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్,మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మొహమ్మద్ ఆరిఫ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక జాంపేటలోని తన కార్యాలయంలో ఈరోజు ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ గౌరవ వేతనం పొందుతున్న మసీదులు 118 ఉన్నాయని, గత తొమ్మిది మాసాలుగా గౌరవ వేతనాలు లేక ఇమామ్ మరియు మౌజనులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేక గ్రామాలలోని మసీదుల నిర్వాహకులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారని అన్నారు. నెల రోజులలో పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కానుందని, రంజాన్ నెలలో సెహరీలకు, ఇఫ్తార్లకు ప్రత్యేక తరావి నమాజులకు ప్రతినెలా జరిగే దానికంటే నాలుగింతలు ఖర్చు అధికమవుతుందని, ఇటువంటి పరిస్థితుల్లో అసలు నెలవారీ వేతనాలే రాని పక్షంలో ప్రత్యేక నిధులు ఇంకేం వస్తాయని ఎద్దేవా చేశారు.ముస్లింల ఆర్థిక స్థితిగతులను అధ్యాయం చేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని గత ప్రభుత్వం 5000 ఉన్న ఇమామ్ గౌరవ వేతనాన్ని పదివేలకు పెంచుతూ, 3000 గా ఉన్న మౌజన్ గౌరవ వేతనాన్ని 5 వేలకు పెంచుతూ మసీదుల నిర్వహణను సులభతరం చేయడం మాత్రమే కాక, తమ ప్రభుత్వ హయాంలోని గత ఐదేళ్లలో ఒక్క నెల కూడా బకాయి లేకుండా చెల్లించామని అన్నారు. మరి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా ఉన్న 118 మసీదులకే గాక రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు నాలుగువేల పైచిలుక మసీదులలో ఒక్క మసీదుకు కూడా గౌరవ వేతనం అందించకపోవడం వెనుక కారణం ఏమిటని ప్రశ్నించారు. తమ మేనిఫెస్టోలో మాత్రం గౌరవ వేతనాలతో పాటు మసీదుల నిర్వహణ నిమిత్తం నెలకు 5000 రూపాయలు అందిస్తామని హామీ ఇచ్చారని, ఇప్పుడు దాని ఊసెత్తకపోవడం వెనుక మర్మమేంటని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే గౌరవ వేతనాలను పెంచుతామని ఇచ్చిన హామీను నెరవేర్చాలని, ఏప్రిల్ నెల నుంచి డిసెంబర్ నెల వరకు ఉన్న తొమ్మిది నెలల గౌరవ వేతనాల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# మండల అభివృద్ధిపై సమావేశం




సీతానగరం : మండల కేంద్రమైన సీతానగరంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల అభివృద్ధి సమీక్ష సమావేశం మండల ప్రజా పరిషత్ అధికారి ఎంపీడీవో ఎం భారతి ఆధ్వర్యంలో నిర్వహించగా .ఈ సమావేశానికి రాజమహేంద్రవరం డివిజనల్ అభివృద్ధి అధికారి జి ఎస్ డబ్ల్యూ ఎస్ ఇంచార్జ్ అయిన వీణ దేవి పాల్గొన్నారు. అలాగే ఈ సమావేశంలో హౌసింగ్ ఎంజీఎన్ఆర్ ఈజిఎస్ అలాగే సచివాలయం సిబ్బంది సర్వేలు పాల్గొన్నారు మండల అభివృద్ధికి తోడ్పడాలని అలాగే సచివాలయ సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు . ఈ కార్యక్రమంలో మండల విస్తరణాధికారి కె వి ఎస్ ఎస్ మూర్తి హౌసింగ్ ఏఈ రామచక్రం, ఏపీ ఎం ఎండి జీలాని, ఏపీ వో నాగ శేష వేణి, పిఆర్ఏఈ ఇంచార్జీలు జోయల్ తదితరులు పాల్గొన్నారు.

# రాజానగరం టిడిపి ఇన్చార్జి రేసులో పెందుర్తి అభిరామ్

## జనసేన, బిజెపి ఎమ్మెల్యేలు గెలుపు పొందిన చోట్ల టిడిపి నేతలు ఇన్చార్జి బాధితులు




సీతానగరం: 2024 ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తెలుగుదేశం పార్టీ అధిష్టానం భవిష్యత్తు అవసరాల దృశ్య యువ నాయకులను ప్రోత్సహించాలని ఆశిస్తుందని, దీనిలో భాగంగా త్వరలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జిల మార్పులు అనివార్యమ నిఅని చెబుతున్నారు .పార్టీలో యువ రక్తం నింపాలని భావిస్తున్న అధిష్టానం ఆ దిశగా చర్యలు ప్రారంభించి నట్టు పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొన్నిచోట్ల నియోజవర్గ టిడిపి ఇన్చార్జిల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి గెలిచిన 11 నియోజవర్గాల్లో ఒకటి రెండు మినహాయించి అన్ని నియోజకవర్గాల టిడిపి ఇన్చార్జిలను మార్చాలనుకుని ఇప్పటికీ అధిష్టానం నిర్ణయం వెలువరించింది .అలాగే జనసేన, బిజెపి గెలిచిన స్థానాల్లో బలమైన టిడిపి నాయకులకు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించాలని అధిష్టానం చూస్తుంది .తూర్పుగోదావరి జిల్లా రాజనగరం నియోజవర్గంలో జనసేన ఎమ్మెల్యే ఉన్నారు. ఇక్కడ టిడిపి ఇన్చార్జిగా ఉన్న బొడ్డు వెంకటరమణ చౌదరి కి రుడా చైర్మన్ పదవి ఇవ్వడంతో ఇక్కడ కొత్త ఇన్చార్జిని నియమించే అవకాశాలు కనిపిస్తున్నాయి .ఇటీవల ఎన్నికల్లో కూటమి పొత్తులో భాగంగా ఈ నియోజకవర్గ జనసేన కు కేటాయించారు .కానీ ఇక్కడ టిడిపికి బలమైన కేడర్ ఉంది అందుకే ఎదురు గాలిలో కూడా 2009 ఎన్నికల్లో ఈ నియోజకవర్గం నుండి టిడిపి అభ్యర్థి పెందుర్తి వెంకటేష్ విజయం సాధించారు .ఏళ్ల తరబడి టిడిపిని నమ్ముకుని ఉన్న నాయకులు, కార్యకర్తలకు పెందుర్తి వెంకటేష్ పెద్ద దిక్కుగా ఉండేవారు. మారిన రాజకీయ సమీకరణాలతో 2024 ఎన్నికల ముందు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిగా బొడ్డు వెంకటరమణ చౌదరిని అధిష్టానం నియమించింది .ఎన్నికల తర్వాత బొడ్డు వెంకటరమణ చౌదరి రుడా చైర్మన్ పదవి వరించింది. అలాగే రాజనగరం నియోజవర్గం మాజీ ఎమ్మెల్యే ,పూర్వ ఇన్చార్జ్ పెందుర్తి వెంకటేష్ ఇప్పుడు ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ క్యాబినెట్ హోదా మినిస్టర్ ఇవ్వడం జరిగింది.ఇదే సమయంలో పెందుర్తి వెంకటేష్ కుమారుడు యువనేత పెందుర్తి అభిరామ్ టిడిపి క్యాడర్ కు ఆశాజ్యోతి గా కనిపిస్తున్నారు. అభిరామ్ కూడా ఎక్కడా తండ్రి పరపతిని వాడకుండా సొంతంగా ఎదుగుతూ నాయకత్వ ప్రతిభను మెరుగు పరుచుకుంటున్నారని నాయకులు, కార్యకర్తలు అంటున్నారు .టిడిపి కేడర్ కు అభిరామ్ ఎప్పుడూ అందుబాటులో ఉంటూ అవసరమైన సమయంలోనూ కష్టకాలంలోనూ అండగా ఉంటున్నారు. సామాజిక వర్గాలకు అతీతంగా అందరినీ కలుపుకొని ముందుకు సాగుతున్నారు. నియోజకవర్గంలో సామాజిక సేవా కార్యక్రమాలు , ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు అవసరమైన సమయంలో ఆర్థిక సాయం చేస్తూ, ప్రమాదవశాత్తు గాయపడిన వారిని, ఆసుపత్రిలో చికిత్స పోతున్నవారికి పరామర్శించి భరోసా ఇస్తున్నారు. నియోజవర్గంలో ఎవరు మృతి చెందిన వెళ్లి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతూ ఇలా అందరినీ తలలో నాలుకగా ఉంటూ అభిరామ్ ఇప్పుడు టిడిపి వర్గాల్లో హాట్ టాపిక్గా అయ్యారు. అభిరామ్ సేవలు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ దృష్టికి వెళ్లాయి లోకేష్ యువనేతల టీంలో పెందుర్తి అభిరామ్ ఉన్నట్లు కూడా లోకేష్ తో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నారు .యువనేతలను ప్రోత్సహిస్తున్న నారా లోకేష్ అన్ని నియోజకవర్గాల్లో పార్టీలకి బలమైన యువ నాయకులకు బాధ్యతలు అప్పగించే దిశలో ఉన్నారని సమాచారం.



# కాంగ్రెస్ నేతలు భారీ నిరసన ర్యాలీ



రాజమహేంద్రవరం : బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానిస్తూ మాట్లాడిన అమిత్ షా కు వ్యతిరేకంగా తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ శ్రేణులు స్థానిక కంబాలచెరువు మహాత్మా గాంధీ విగ్రహం నుంచి గోకవరం బస్టాండ్ బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వరకు 500 మందితో ర్యాలీ నిర్వహించారు.అమిత్ షా కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఈ ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడబ్ల్యూసి సభ్యులు శ్రీ గిడుగు రుద్రరాజు గారు ఏఐసిసి జాయింట్ సెక్రటరీ డాక్టర్ పాలక్ వర్మ గారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడు తూ బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన మహత్తర రాజ్యాంగాన్ని తొలగించాలని అలాగే మతాల పేరుతో ప్రాంతాలవారీగా దేశాన్ని విచ్ఛిన్నం చేయాలనుకున్న ఆర్ఎస్ఎస్ భావజాలంతో కూడిన రాజ్యాంగాన్ని నిర్మించాలని బిజెపి విశ్వప్రయత్నం చేస్తున్నదని దీనివల్ల దేశ సంపద అంతా కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టడమే ముఖ్య కారణమని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఉన్నంత వరకు దేశాన్ని విచ్ఛిన్నం చేయడం గాని దేశ సంపదను దోచిపెట్టడానికి వీలుపడదని ఇందుకు రక్షణగా తమ పార్టీ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్ ట్రైనింగ్ ఇంచార్జ్ జంగా గౌతమ్ జిల్లా ఇంచార్జ్ కొలనుకొండ శివాజీ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్ రామారావు కిరణ్ కుమార్ రెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షులు సాకా పుల్లారావు డాక్టర్ వడియార్, హ్యూమన్ రైట్స్ చైర్మన్ పట్నాల శ్రీనివాస్ జిల్లా



మహిళా అధ్యక్షురాలు మోత శారద కోఆర్డినేటర్స్ కాలింకి వెంకటేశ్వరరావు సిటీ ప్రెసిడెంట్ మేడవరపు భద్రం దొర తదితరులు పాల్గొన్నారు

# ప్రేమాయణం కేరాఫ్ ధర్మవరం సినిమా షూటింగ్ మొదటి షెడ్యూల్ పూర్తి

## నిర్మాత పెంకే శ్రీనివాస్ వివరాలు వెల్లడి

